క్లుప్తంగా

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ప్రేరణ ఫౌండేషన్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో పేద విద్యార్థులకు ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ నిర్వాహకుడు శరత్ శనివారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు గీత వెంకటేశ్వర్లు, ముత్తినేని వీరయ్య, వార్డు సభ్యుడు ఊట్కూరి అంకయ్య, పాస్టర్ ఫెలోషిప్ హుజూర్‌నగర్ అధ్యక్షుడు కొత్తపల్లి ఉదయ్‌బాబు, పాస్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో జాబ్ మేళాకు 200 మంది హాజరు



జాబ్ మేళాలో పేర్లు నమోదు చేయించుకుంటున్న అభ్యర్థులు

కోదాడఅర్బన్ : ప్రముఖ కంపెనీలు కోదాడ వంటి గ్రామీణ ప్రాంతంలో జాబు మేళా నిర్వహించడం నిరుద్యోగ యువతకు వరం అని కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం కోదాడలోని కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువకులకు హెచ్‌సీఎల్, విప్రో, కాగ్నిజెంట్, బ్యాంకింగ్ కంపెనీలు నిర్వహించిన జాబ్‌మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్, ఆంగ్ల పరిజ్ఞానం, భావ ప్రకటన సామర్థ్యాలు పెంపొందించుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు సులభంగా వస్తాయన్నారు. కాగా జాబ్‌మేళాకు 200 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులను ఇంటర్వ్యూ, రాత పరీక్ష ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజినెస్ హెడ్ సందీప్, కిరణ్, రాకేష్, కృష్ణ, కళాశాల అధ్యాపకులు కె.లక్ష్మి, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జున్ సేవలు మరువలేనివి



అర్జున్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాలకి అర్జున్ చేసిన సేవలు మరువలేనివని పలువురు ఆ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండల పరిధిలోని దోరకుంటలో అర్జున్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మాజీ సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, ఎంపీటీసీగా, పార్టీ మండల అధ్యక్షుడిగా ఆయన గ్రామానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వంగవేటి రామారావు, సీతారాంరెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు ఉన్నారు.

సాగర్ సిమెంట్ పరిశ్రమ సహకారంతో సీసీ రోడ్డు



మఠంపల్లిలో ప్రధాన వీధిని పరిశీలిస్తున్న సర్పంచ్, సిమెంట్ పరిశ్రమ అధికారులు

మఠంపల్లి : మఠంపల్లిలోని ప్రధాన వీధిలో సీసీరోడ్డు గుంతలమయంగా మారి పాదచారులు, వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారడంతో స్థానిక సాగర్ సిమెంట్స్ సహకారంతో పూర్తి స్థాయిలో సీసీరోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన పరిశ్రమ ఇంజనీరింగ్ అధికారి భాస్కర్‌రెడ్డితో కలిసి ప్రధాన వీధిలోని పునీత శౌరి చర్చి నుంచి పాత ఆంధ్రాబ్యాంకు వద్ద గల బొడ్రాయి వరకు రహదారిని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వల్లపుదాసు సురేష్‌గౌడ్ కాసాని మహేష్‌గౌడ్ శేఖర్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా రెండవ శనివారం కూడా పాఠశాలలు నడుపుతున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు కోరారు. శనివారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని పలు స్కూల్ యాజమాన్యాలు సెలవు దినాల్లో పాఠశాలలు నడపడమే కాకుండా విద్యాహక్కుచట్టాన్ని ఉల్లంఘించి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

మరపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి



హుజూర్‌నగర్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు జేవీఆర్



హుజూర్‌నగర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, తదితరులు



మఠంపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు, వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

హుజూర్‌నగర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు సంక్షేమ పాలన అందించి ప్రజల గుండెల్లో నిలిచిన నేత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవీఆర్) అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. అనంతరం జేవీఆర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ సీఎం చేయలేనన్ని సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ ప్రజల హృదయాల్లో దేవుడిలా ఉండిపోయారని కొనియాడారు. మరపురాని మహానేత వైఎస్సార్ అని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మర్రి యశోదరెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మురళీప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రామిరెడ్డి, నాయకులు శ్రీకాంత్, గురువారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

హుజూర్‌నగర్ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో శనివారం దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్, సాముల శివారెడ్డి, కస్తాల శ్రావణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించారని కొనియాడారు. నాయకులు జె.మల్లయ్య, జి.రాములు, కె.పుల్లయ్య, ముక్కంటి, రామరాజు, ఎం.సత్యనారాయణ, ఎల్.నాగేశ్వరరావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల దేవుడు వైఎస్సార్

కోదాడ : బడుగు బలహీన వర్గాల, రైతుల దేవుడు మాజీ సీఎం డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. వైఎస్సార్ 74వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, ప్రమీల టవర్ వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న రాజ్యం వైఎస్సార్‌టీపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు కాసర్ల శ్యాంసుందర్, ఆయా మండలాల అధ్యక్షులు మాదాసు ఉపేందర్, ఎస్‌కె.రహీం, వేణు, యువజన నాయకులు సమ్రాట్, క్రాంతి, లక్ష్మీనరసింహారెడ్డి, లింగయ్య, రాజ్యం, రాములమ్మ ఉన్నారు.

లక్ష్మీపురం కాలనీలో..

లక్ష్మీపురం కాలనీలో వైఎస్సార్‌టీపీ ఉపాధ్యక్షుడు నెమలి సుధాకర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్లె సుధా, రాయల నవీన్, చారి, రవి, పద్మ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కోదాడలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవేటి రామారావు మాట్లాడుతూ మరపురాని మహానేత వైఎస్సార్ అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గంధం యాదగిరి, శ్రీనివాసరెడ్డి, బాల్‌రెడ్డి, సత్యనారాయణ, బాగ్దాద్, బజాన్, కోటేశ్వరరావు ఉన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు రఘునాథపాలెంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ వర్ధంతిని వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వైఎస్‌ఆర్ సీఎంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకన్న, జార్జిరెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు, బాలశౌరెడ్డి, బోయపాటి ఆంతోనిరెడ్డి, ఏసుమళ్ల రాములు, ఇన్నారెడ్డి, మహేష్‌గౌడ్, వీరబాబు, జోసెఫ్‌రెడ్డి, సయ్యద్‌నిజామ్, రామచంద్రయ్య, జమీల్, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని గణపవరంలో దివంగత మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, నాయకులు జాబిశెట్టి ప్రసాద్, పాపిశెట్టి సత్యనారాయణ, ఇర్ల నారపరెడ్డి, లక్ష్మారెడ్డి, కాసాని సత్యం, గోపిరెడ్డి, సత్యం తదితరులు ఉన్నారు.



కోదాడరూరల్ : గణపవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోదాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పచ్చిపాల వేణుయాదవ్, నాయకులు



మునగాలలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో శనివారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు అనుబత్తుల వేణు, నాయకులు బెల్లంకొండ నర్సయ్య, సామ్రాట్, రామిరెడ్డి సోమయ్య, వీరస్వామి, లింగయ్య, వెంకటేశ్, వరుణ్, శ్రీకాంత్, శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

మునగాల : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని తాడువాయిలో వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెష్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, దేవరం సుధీర్‌రెడ్డి, వి.సైదులు, జిల్లేపల్లి బాలకృష్ణ, వల్లోజు శ్రీనివాస్, పుల్లయ్య, సందీప్, వెంకన్న, వినయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

దివంగత వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, నాయకులు ఎండీ.రషీద్, శ్రీనివాస్, అంజయ్య, మండవ శ్రీనివాస్‌గౌడ్, గోపి, కార్తీక్, సుధాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, మండల అధ్యక్షుడు షేక్.రహీం, నాయకులు నర్సింహారెడ్డి, యరగాని లింగయ్య, పబ్బు లింగయ్య, పవన్, నాగార్జున, పాల్గొన్నారు.



మునగాల : తాడువాయిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు



నడిగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



హుజూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



మఠంపల్లి : రఘునాథపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌లో లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : పేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండో విడత గొర్రెలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వం ధ్యేయమన్నారు. పశు సంపద అభివృద్ధితో పాటు గొర్రెల పెంపకదారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీటీసీ కాశమ్మ, సర్పంచ్ శంకర్‌రెడ్డి, పశువైద్య సహాయ సంచాలకుడు రూప్‌కుమార్, పశు వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కె.వెంటరెడ్డి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, కృష్ణానాయక్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సైదిరెడ్డి పరామర్శ

గరిడేపల్లి : మండల కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు పెండెం వెంకటరాములును శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బండ వెంకట్‌రెడ్డి తల్లి బండ రోషమ్మ గత మూడు రోజుల క్రితం మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, వీరయ్యగౌడ్, శ్రీహరి, రామ్‌రెడ్డి, రాజ్ మహ్మద్, నగేష్, గోపాల్, సుధీర్ తదితరులు ఉన్నారు.

పూలమ్మకు నివాళి

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంటా చిన్న మల్లారెడ్డి మాతృమూర్తి గంటా పూలమ్మ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి.. గంటా పూలమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపీటీసీ లింగయ్య, సర్పంచ్ పెద్ద మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రమేష్‌బాబు, ఇందూజ, రాజేష్, గురువయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

మోదీకి తెలంగాణలో పర్యటించే అర్హత లేదు



హుజూర్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. శనివారం ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించడాన్ని నిరసిస్తూ పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నల్ల కండువాలు, బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయని మోదీకి తెలంగాణలో పర్యటించే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు వై.రమేష్, డి.సత్యనారాయణ, బి.నరసయ్య, పి.వెంకట్‌రెడ్డి, ఐ.వెంకటేశ్వర్లు, జి.వెంకన్న, సైదులు, స్వామి, రుద్రయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజూ కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె



కోదాడరూరల్ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి



గరిడేపల్లిలో నిరసన వ్యక్తం తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, పంచాయతీ కార్మికులు

కోదాడరూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాన్ని రూ.25 వేలకు పెంచాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, ఇర్ల సీతారాంరెడ్డి, ఆవుదొడ్డి ధనమూర్తి, బాగ్దాద్, బసవయ్య, సైదిబాబు తదితరులు ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

మునగాల : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించి జీఓ నంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మునగాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు గుర్వమ్మ, నాయకులు రాజేష్, వెంకటేశ్వర్లు, సుందరయ్య, వీరయ్య, వసరామ్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నడిగూడెం : గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు శనివారం వారు మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి భద్రయ్య, అంజి పాల్గొన్నారు.

మేళ్లచెరువు : తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. కార్యక్రమంలో సైదులు, వెంకటేశ్వర్లు, భగవాన్, కోటయ్య, మరియమ్మ, శ్రీనివాసరావు, జ్యోతిరాణి, బాలాజీ, సైదానాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతుగా సీఐటీయూ నిరసన

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు యాకుబ్ మాట్లాడారు. నాయకులు సత్యం, రమేష్, సైదులు, శ్రీనివాస్‌రావు, వెంకన్న, నర్సిరెడ్డి, గోపి, రాజు, లింగమ్మ, నాగమణి, కనకయ్య, నాగాచారి తదితరులు ఉన్నారు.

కార్మికులకు భోజనం ప్యాకెట్లు అందజేత

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా స్థానికుడు హరిచంద్ర -నాగమణి దంపతుల కుమారుడి పుట్టినరోజు సందర్భంగా వారు సమ్మె చేస్తున్న కార్మికులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసూమియా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, మైసయ్య, దేవదానం, అంజయ్య, గురువారెడ్డి, రహీం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

చిలుకూరు : గ్రామ పంచాయతీ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టకోల శ్రీనివాస్‌రావు, కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, వడ్రాణపు తిరపయ్య, పట్టపాక నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, శ్రీను, కిరణ్, కృష్ణయ్య, కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీఓ 51ను రద్దు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : జీఓ నంబర్ 51ను వెంటనే రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ హసన్‌మియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు కొండల్, రత్నం, యల్లమ్మ, ప్రసాద్, అంజయ్య, గోపయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి పలువురి పరామర్శ

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు శెట్టి వెంకటనారాయణ తల్లి సరోజనమ్మ (75) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. దీంతో శనివారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి సరోజనమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, వట్టికూటి చలపతి, మొక్క రామయ్య, శ్రీహరి, తిరపయ్య, లక్ష్మయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

శశిధర్‌రెడ్డి పరామర్శ..

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శెట్టి వెంకటనారాయణను శనివారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సరోజనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బాణాల నాగరాజు, వట్టికూటి చలపతి, ముత్యాల ప్రవీణ్‌కుమార్, కొత్తపల్లి తిరపయ్య తదితరులు ఉన్నారు.



సరోజనమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం సరికాదు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై అవిశ్వాసం సరికాదని పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జడ రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మచ్చలేని నాయకుడిగా ఉన్న నాగేశ్వరరావుపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, దానిని మానుకోవాలని కోరారు.

ప్రశాంతంగా టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష

కోదాడఅర్బన్ : కోదాడలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు పరీక్ష నిర్వహించారు. మొత్తం 218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 164 మంది అభ్యర్థులు హాజరైనట్లు, 54 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని కళాశాల ప్రతినిధి తెలిపారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్ : ఇండియన్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో పర్లు ఇన్ఫినిటీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం రాజశేఖర్ శనివారం తెలిపారు. 64 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 50 మందికి పైగా ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో డీపీ చంద్రశేఖర్, ఎస్టేట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

‘మధ్యాహ్న’ కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలి

కోదాడఅర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించబోయే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం కోదాడలోని సీఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శ్రీదేవా స్వచ్ఛంద సంస్థను తీసుకొచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల వేతనం పెంచి 16 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాళ్లు గురజాల తిరుపతమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, నాగలక్ష్మి, రమణ, పద్మ, సుజాత, సైదమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయంలో ఎస్‌ఐ ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఇటీవల హుజూర్‌నగర్ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన హరికృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, ధర్మకర్తలు ఎస్‌ఐని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు షేక్ అలీపాషా, ఆలయ ధర్మకర్త సురబీ కుషల్, గూడెపు నాగలింగం, అర్చకులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కోదాడఅర్బన్ : ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ భిక్షం, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. జూలై 23న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతం చేయాలని రూపొందించిన పోస్టర్‌ను శనివారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో యాక్షన్ ఫర్ రెస్టోరేషన్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు కేకే.మంగ, రామనర్సయ్య, నాగేశ్వరరావు, శ్రీదేవి, బి సైదులు, పిచ్చయ్య, మనుమంతరావు, ఉపేందర్, సుధాకర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.